సాక్షి
చిత్తూరు
మంగళవారం । 31 । జనవరి । 2023



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.53.500
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5.050

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.70.000
రిటైల్ వెండి గ్రాము	రూ.72

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	32	19
తిరుపతి	31	19
తిరుమల	27	16
గూడూరు	32	22
నగరి	32	22



భారీ శబ్దం.. ఉలిక్కిపడ్డ జనం

యాదమరి మండలం మోర్ధానాపల్లెలోని అమరరాజా ఫ్యాక్టరీలో సోమవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది.

- వివరాలు 8లో▸

న్యూస్‌రీల్

నేడు జిల్లా స్థాయి సైన్స్ మేళా

వి.కోట: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా స్థాయి సైన్స్ మేళా నిర్వహించనున్నట్లు ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌కు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరవుతున్నట్లు వెల్లడించారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు శ్రావణి



శ్రావణిని సత్కరించిన ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

చౌడేపల్లె : స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన కె.శ్రావణి అనే విద్యార్థిని జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకటశివయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా జట్టు తరఫున శ్రావణి ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థినికి జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు రూ.5వేల ప్రోత్సాహక బహుమతి అందించారు. ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాములు, పీడీ రామచంద్ర, ఉపాధ్యాయులు దేవదానం, మురళి, రాజేంద్ర అభినందించారు.

స్పందన ఫిర్యాదులపై స్పందించాలి



స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జగదీష్

చిత్తూరు అర్బన్: స్పందన అర్జీలపై స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అడిషనల్ ఎస్పీ జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు. చిత్తూరు నగరంలోని తన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ జగదీష్ సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. మొత్తం 18 ఫిర్యాదులు రాగా.. చీటింగ్ 2, వేధింపులు 3, ఆస్తి తగాదాలు 10, పోలీసు సర్వీసెస్ 3 చొప్పున అందాయి. వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస రెడ్డి అధికారులు నీలకంటేశ్వర రెడ్డి, మధు పాల్గొన్నారు.

6న గ్రహణ మొర్రి పిల్లలకు వైద్యశిబిరం

చిత్తూరు కలెక్టరేట్ : గ్రహణ మొర్రి బాధిత పిల్లలకు ఫిబ్రవరి 6వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సమగ్రశిక్ష ఏపీసీ పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ చిత్తూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద భవిత కేంద్రంలో శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని బసవతారకం స్మైల్ ట్రైన్ సెంటర్ వైద్యుడు ముకుందారెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు.

వక్ఫ్ భూముల రక్షణకు వినతి



కలెక్టర్‌తో వక్ఫ్ బోర్డు సభ్యులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లావ్యాప్తంగా అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను పరిరక్షించాలనివక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ రహంతుల్లా, వైస్ చైర్మన్ గఫార్‌ఖాన్ కోరారు. సోమవారం ఈ మేరకు కలెక్టర్, ఎస్పీ, డీఆర్‌ఓకు విన్నవించారు. అనంతరం వారు మాట్లాడుతూ మైనారిటీల ముసుగులో కొందరు దళారులు మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మైనారిటీలకు ఎలాంటి సమస్య వచ్చినా కలెక్టరేట్‌లోని వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బోర్డు సభ్యులు మొహియుద్దీన్, ఫిరోజ్, ఖాన్, జునైద్ పాల్గొన్నారు.

సేవలు మెరిసె.. పిల్లలు మురిసె!



చిన్నారికి చికిత్స అందిస్తున్న వైద్యులు

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రభుత్వం బాటలు వేస్తోంది. పేదలకు అత్యున్నత వైద్యం అందించేందుకు కార్యాచరణ అమలు చేస్తోంది. సర్కారు దవాఖానాలను అత్యాధునికంగా తీర్చిదిద్దుతోంది. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా ఆస్పత్రిలో పకడ్బందీగా మౌలిక వసతులు కల్పించింది. ముఖ్యంగా చిన్న పిల్లల వార్డుపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం అవసరమైన ఆధునిక పరికరాలను సమకూర్చింది. చిన్నారులకు సకల సౌకర్యాలతో మెరుగైన చికిత్సలందించేందుకు చర్యలు చేపట్టింది.

- జిల్లా ఆస్పత్రిలో అత్యున్నత వసతులు
- చిన్నపిల్లల వార్డులో ఆధునిక పరికరాలు
- మెరుగైన చికిత్సలందిస్తున్న వైద్యులు
- నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు

చిత్తూరు రూరల్ : ప్రజల నమ్మకం చూరగొనేలా ప్రభుత్వాస్పత్రులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా ఆస్పత్రిలో అత్యాధునిక వసతులు కల్పించారు. ప్రసూతి విభాగం, చిన్న పిల్లల వార్డులో మరిన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు కలెక్టర్ హరినారాయణన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. చిన్నారులకు ఉన్నత చికిత్సలందేలా చర్యలు చేపట్టారు.

ఓపీకి వందల సంఖ్యలో..

జిల్లా ఆస్పత్రిలో ప్రసూతి విభాగం, ఎంఎస్ బిల్డింగ్‌లో నియోనాటల్ ఐసీయూ, చిన్న పిల్లల ఐసీయూ, మూడు సాధారణ ఐసీయూ విభాగాలు ఉన్నాయి. వైద్యులు 12 మంది, పీజీలు–24, స్టాఫ్ నర్సులు–24, ఇద్దరు సహాయక సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. 0- 12 ఏళ్ల పిల్లలను వివిధ సమస్యలతో రోజూ ఓపీకి వందల సంఖ్యలో తీసుకువస్తుంటారు. అలాగే పదుల సంఖ్యలో అడ్మిట్ అవుతుంటారు. వీరందరికీ మెరుగైన వైద్యం అందించేలా ఆస్పత్రిలో సకల సదుపాయాలు కల్పించారు.

కలెక్టర్ పర్యవేక్షణ

చిత్తూరు జిల్లా ఆస్పత్రికి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా డెలివరీ కోసం, పిల్లల చికిత్స కోసం పెద్దసంఖ్యలో ప్రజలు వస్తుంటారు. ఈక్రమంలో శిశు మరణాలను కట్టడి చేయడంపై కలెక్టర్ హరినారాయణన్ దృష్టి పెట్టారు. ముందుగా పీడియాట్రిక్ విభాగంలో ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారో పూర్తి స్థాయిలో తెలుసుకున్నారు. ఆ మేరకు ఆస్పత్రి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నపిల్లల వార్డుకు మరిన్ని పరికరాలు తెప్పించేందుకు చర్యలు చేపట్టారు.

వసతులు ఇవీ..

- చిన్నపిల్లల విభాగంలో అత్యవసర చికిత్సలకు అవసరమైన అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయి.
- నియోనాటల్ ఐసీయూలో 36 వార్మర్లు. చిన్న పిల్లల ఐసీయూలో 15 బెడ్లు, యూనిట్–1లో 30 బెడ్లు, యూనిట్–2లో 60 పడకలు ఏర్పాటు చేశారు.
- జాండీస్, బరువు తక్కువ పిల్లలు, పుట్టగానే ఏడవని శిశువులు, మూర్ఛ, ఊపిరితిత్తుల సమస్యలు, వాంతులు, విరేచనాలు, విషజ్వరాలు, తలసేమియా కేసులు ఎక్కువగా వస్తుంటాయి.
- చిన్న పిల్లల ఐసీయూలో ఫొటోథెరపీ (పురిటి బిడ్డలో జాండీస్ నివారణకు), రేడియంట్ వార్మర్ (శిశువులో శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేయడానికి,) వెంటిలేటర్ (కృత్రిమ శ్వాస అందించడానికి), సీప్యాక్ (ఆయాసం తగ్గించడానికి), ఇన్‌ఫ్యూషన్ పంప్ (బిడ్డకు గ్లూకోజ్ ఎక్కించేందుకు), సిరంజి పంప్ (శిశువు నరానికి మందులు ఎక్కించేందుకు), ఆక్సిజన్ ఫ్లో మీటర్ (ఆక్సిజన్ పెట్టడానికి), మానిటర్ (నాడి, ఆక్సిజన్ శాతం చెక్ చేయడానికి) ఉన్నాయి.
- పీడియాట్రిక్ ఐసీయూలో వెంటిలేటర్, ఇన్‌ఫ్యూషన్ పంప్, సిరంజ్ పంప్ అందుబాటులో ఉంచారు.
- అన్నిరకాల మందులు పూర్తిస్థాయిలో ఉన్నాయి.



వార్డులో చికిత్స పొందుతున్న పిల్లలు

కట్టుదిట్టంగా నిఘా



జిల్లా ఆస్పత్రిలో పురిటి బిడ్డ నుంచి 12 ఏళ్ల చిన్నారుల వరకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. సేవల్లో లోపాలు లేకుండా చూస్తున్నాం. అన్ని రకాల వసతులు అందుబాటులో ఉంచాం. కలెక్టర్ సైతం చిన్న పిల్లల వార్డుపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ మేరకు చిన్న పిల్లల వార్డుపై కట్టుదిట్టంగా నిఘా పెట్టాం. ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా జాగ్రత్తలు తీసుకున్నాం.

– అరుణ్‌కుమార్, సూపరింటెండెంట్, జిల్లా ఆస్పత్రి

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు



పార్టీలో చేరిన వారితో మంత్రి రోజా

నగరి : మండలంలోని గుండ్రాజుకుప్పం దళితవాడకు చెందిన టీడీపీ నేతలు అంజలి, బాషా, జయరాజ్, సోము, కుమార్, రాము, జోసఫ్, అరుణ, మనోహర్, కుమార్, రమేష్, వెంకటేశ్, కేథరిన్, అరుణతోపాటు మరో 70 మంది కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో వారికి మంత్రి ఆర్‌కే రోజా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతోందని, అందుకే టీడీపీ నేతలు సైతం జగనన్నకు అండగా నిలిచేందుకు ముందుకు వస్తున్నారని వెల్లడించారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ మంత్రి రోజా తన చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతో మందిని ఆదుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, నాయకులు గుణశేఖర్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దేవరాజులురెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

స్కూల్ గేమ్స్‌లో భాగంగా బ్యాడ్మింటన్, క్రికెట్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మంత్రి ఆర్‌కే రోజా అభినందించారు. సోమవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో నగరి వశిష్ట విద్యాలయ విద్యార్థులు కేసీ తేజస్, భాను, పుత్తూరు మెయిన్ పాఠశాలకు చెందిన సిద్ధును మంత్రి ప్రశంసించారు. జాతీయస్థాయిలో సత్తా చాటి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేష్ బాబు, వశిష్ట కరస్పాండెంట్ రాజరాజేశ్వరి, డీఎస్‌ఏ కోచ్ బాబు, బ్యాడ్మింటన్ కోచ్ గోపీ, బాబు, పీడీలు లోకనాథం, సతీష్ పాల్గొన్నారు.



మంత్రి రోజాతో క్రీడాకారులు

చేతి వృత్తులకు 'చేదోడు'

- పేదలకు అండగా ప్రభుత్వం
- జగనన్న చేదోడు కింద మూడో విడత సాయం
- 9.477 మందికి రూ.9.47 కోట్లు
- లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేసిన జెడ్పీ చైర్మన్, కలెక్టర్



లబ్ధిదారులకు మెగా చెక్కు అందిస్తున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసులు, కలెక్టర్ హరినారాయణన్, మేయర్ అముద

చిత్తూరు కలెక్టరేట్ : చేతి వృత్తులతో ఉపాధి పొందుతున్న పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం పల్నాడు జిల్లా వినుకొండలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో రూ.10వేల చొప్పున నగదు జమ చేశారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయిలో కార్యక్రమంలో వర్చువల్‌గా సీఎం ప్రసంగాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు వీక్షించారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ చేదోడు పథకం కింద రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి ఐదేళ్లలో మొత్తం రూ.50వేలు అందజేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు రెండు విడతల నగదు జమ చేశామని, ఇప్పుడు మూడో విడత కింద జిల్లాలో 9,477 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.9.47 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. మేయర్ అముద మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు కొనియాడారు. కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా బడుగుల ఆర్థికాభివృద్ధి కోసం నవరత్న పథకాలను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. చేతి వృత్తులపై ఆధారపడి జీవించే వారు అవసరమైన పరికరాలు కొనుగోలు చేసుకునేందుకే జగనన్న చేదోడు పథకం రూపొందించినట్లు వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ రాజశేఖర్, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, మహిళా,శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్‌పర్సన్ శైలజారెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

గౌరవంగా జీవిస్తున్నాం



నగరంలోని మిట్టూరులో దుస్తులు ఐరన్ చేసే షాపు నిర్వహిస్తూ పొట్ట పోసుకుంటున్నాం. జగనన్న చేదోడు కింద రెండు పర్యాయాలు లబ్ధి పొందాం. ఇప్పుడు మూడో విడత అందుకుంటున్నాం. ఈ సొమ్ముతో మాకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేసుకున్నాం. అప్పుల బాధ తప్పి గౌరవంగా జీవనం సాగిస్తున్నాం. అలాగే మా కుటుంబానికి అమ్మఒడి, రైతు భరోసా కింద ప్రభుత్వ సాయం చేసింది.. స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా రూ.1.5లక్షల బ్యాంకు పొందా.

– అరుణ, ప్రశాంత్ నగర్, చిత్తూరు

అప్పుల బాధ తప్పింది



సుమారు ఏడేళ్లుగా టైలరింగ్ చేస్తున్నా. గతంలో షాపుకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేసుకోవాలంటే అప్పు చేయాల్సి వచ్చేది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న చేదోడు పథకం కింద అందించిన సొమ్ముతో అదనంగా మరరో కుట్టు మిషన్ కొనుక్కున్నా. ఈ దఫా రెండోసారి నాకు నగదు అందుతోంది. మా అమ్మాయికి అమ్మఒడి పథకం కింద నగదు వచ్చింది. జగనన్న అండతో మాకు అప్పుల బాధ తప్పింది.

– సుమలత, వరిగిపల్లె, చిత్తూరు


మేలు మరువలేం



సెలూన్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నా. రోజు ఆ షాప్‌లో వచ్చే ఆదాయమే బతుకుదెరువు. సెలూన్‌ను మరింత అభివృద్ధి చేసుకునే ఆర్థిక స్తోమత లేదు. ఇప్పటి వరకు మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదు. నాయీ బ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకుంది సీఎం జగనన్నే. చేదోడు పథకం కింద ఇప్పటి వరకు రెండు విడతల్లో రూ.20వేలు అందింది. ఇప్పుడు మరో రూ.10వేలు వస్తోంది. జగనన్న మేలు మరువలేం.

– రజనీ కాంత్, గిరింపేట, చిత్తూరు

కుప్పంలో బాబు ఓటమి తథ్యం



గంగాధరనెల్లూరు : రాబోయే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు ఓటమి తథ్యమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. బలహీనవర్గాల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన బాబు చివరకు బీసీలకు చేసింది శూన్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే బీసీలకు న్యాయం జరుగుతోందని, అందుకే వారు వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గు చూపుతున్నారని వెల్లడించారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవని లోకేష్ ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. యువగళం పేరుతో ఎందుకు పాదయాత్ర చేస్తున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను చంద్రబాబు ఎందుకు అమలు చేయలేదని జనం ప్రశిస్తే లోకేష్ ఏమని సమాధానం చెబుతారన్నారు. అప్పట్లో జగనన్న ప్రజా సంకల్ప యాత్రకు జనం స్వచ్ఛందంగా తరలివచ్చారని, ప్రస్తుతం లోకేష్ యాత్రకు డబ్బులిచ్చి తమిళనాడు నుంచి మనుషులను తరలిస్తున్నారని విమర్శించారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం లోకేష్‌కు సబబు కాదని హితవు పలికారు. తండ్రీకొడుకు ఎన్ని డ్రామాలు వేసినా ప్రజలు నమ్మరని తెలిపారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రూ.200 కోట్లతో కుప్పం అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. గతంలో చంద్రబాబు అభివృద్ధి చేసుంటే స్థానిక ఎన్నికల్లోఎందుకు ఓడిపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నమరెడ్డి పాల్గొన్నారు.

రూ.4.52 కోట్లతో మినీ మార్కెట్

బంగారుపాళెం: ఐరాలలో మినీ మార్కెట్ యార్డు నిర్మాణానికి రూ.4.52 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు రూపొందించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నారే సోమశేఖర్ తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ పాలక మండలి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపాదనలను మార్కెట్ కమిటీ ఆమోదించిందన్నారు. అలాగే బంగారుపాళెం మార్కెట్ యార్డు అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆవరణలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు సర్దార్, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, డైరెక్టర్లు ఈశ్వర్‌రెడ్డి, విజయకుమార్, కార్యదర్శి వెంకటరమణ, సూపర్‌వైజర్ గంగయ్య పాల్గొన్నారు.

మాజీ మేయర్ హత్య కేసు విచారణ 6కు వాయిదా

చిత్తూరు అర్బన్: చిత్తూరు మాజీ మేయర్ అనురాధ, ఆమె భర్త కటారి మోహన్ జంట హత్యల కేసు విచారణను ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేస్తూ చిత్తూరులోని 6వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం సోమవారం ఆదేశాలు జారీచేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన చింటూతో పాటు పలువురు నిందితులు న్యాయస్థానం ఎదుట హాజరవగా.. ఇన్‌చార్జ్ న్యాయమూర్తి శాంతి విచారణను వాయిదావేశారు.

సస్యరక్షణతో అధిక దిగుబడి



మొక్కలు పంపిణీ చేస్తున్న స్పిక్ ప్రతినిధులు

పుత్తూరు రూరల్: ఉద్యాన పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడి సాధించవచ్చని తిరుపతి జిల్లా ఉద్యాన శాఖాధికారి దశరథరామిరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని టీటీడీ కల్యాణమండపంలో స్పిక్ అండ్ గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ వారు మామిడి సాగులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నుంచి రూ.30 లక్షల వరకు రాయితీలను పొందవచ్చన్నారు. శాస్త్రవేత్త పీఎస్ సుధాకర్ మాట్లాడుతూ మామిడి పూత రక్షణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. రైతులకు మామిడి మొక్కలను నిర్వాహకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మునివేలు, స్పిక్ మార్కెటింగ్ మేనేజర్ శివకుమార్, జాయింట్ మేనేజర్ ముత్తుస్వామి, రీజనల్ మేనేజర్ గంగాధర్, తిరుపతి జిల్లా ఫెర్టిలైజర్స్ అధికారి సుభాన్, డీఓ శివకుమార్, తిరుమలరావ్ పాల్గొన్నారు.


విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన

చిత్తూరు కలెక్టరేట్ : విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్, వైఎస్సార్ కడప జిల్లా ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం జెడ్పీ సమావేశ మందిరంలో ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం రూ.వేల కోట్లు ఖర్చుచేస్తోందన్నారు. టీచర్లపై అధికారులకు ఎలాంటి కక్ష ఉండదని, పాఠశాలల తనిఖీలను భూతంలా చూపించడం తగదని తెలిపారు. ప్రతి నెలా పాఠశాలల్లో మహిళా టీచర్లతో బాలికలకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇప్పించి, వారి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు. ప్రతి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెను ఎంఈఓలు పరిశీలించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో నైట్ విజన్ కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. పదో తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్లి విద్యార్థుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు. అనంతరం ప్రతాప్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. డీఈఓ విజయేంద్రరావు, సమగ్రశిక్ష ఏపీసీ వెంకటరమణారెడ్డి, డీవైఈఓలు చంద్రశేఖర్, కృష్ణప్ప, ఉమ్మడి పరీక్షల విభాగం సెక్రటరీ హేమారెడ్డి, ఎంఈఓలు అరుణాచలరెడ్డి, రాజేంద్ర, సత్కార కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం సభ్యులు బాబు, ప్రభుకుమార్, రఘుపతి, మునిరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి

మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం
వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల
కోసం సంప్రదించండి.



మీ ఉన్నతికై శ్రమించిన
ఆత్మీయుల జ్ఞాపకాలు,
నివాళులు
బంధుమిత్రులకు మరియు
శ్రేయోభిలాషులకు
సమాచారం
తెలియజేసే అవకాశం.

సాక్షి దినపత్రికలో అంతిమయాత్ర, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థకూడిక తదితర ప్రకటనల కోసం
మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో వున్నారు.
డిస్కౌంట్
SAKSHI
99122 20586, 97054 44179
Mail id: tptadvtsakshi@gmail.com

క్లుప్తంగా

మహిళల కోసం 'సఖీ సెంటర్'



మాట్లాడుతున్న ఏఎస్ఐ వళ్లెమ్మ

బంగారుపాళెం: మహిళల సమస్యలను పరిష్కరించేందుకు సఖీ వన్ స్టాప్ సెంటర్ పనిచేస్తోందని జిల్లా అడ్మిన్ సుజాత తెలిపారు. సోమవారం స్థానిక వెలుగు సమాఖ్య భవనంలో మహిళా సంఘ సభ్యులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ కుటుంబ, గృహ హింస, వరకట్న వేధింపులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు సఖీ వన్‌స్టాప్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. దిశ ఏఎస్ఐ వళ్లెమ్మ మాట్లాడుతూ మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అఘాయిత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో వెలుగు ఏసీ హరనాథ్, ఏపీఎం మీరాబాయి పాల్గొన్నారు.

లలితా జ్యూవెలర్స్ ప్రారంభం రేపు

చిత్తూరు రూరల్: నగరంలోని వేలూరు రోడ్డులో బుధవారం ఉదయం 9.30 గంటలకు లలితా జ్యువెలర్స్‌ను ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. కార్యక్రమానికి పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
We are looking for Resort Manager and receptionist for newly opening resort near BAKARAPETA and interview will be held on 03.02.2023.
3rd floor, upstairs of VAN HEUSEN SHOWROOM, AIR BYPASS ROAD, TIRUPATI-517502
hr@corsendonkindia.co.in or call on 9966230005

భారీ శబ్దం.. ఉలిక్కిపడ్డ జనం

- అమరరాజా ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం
- ఆందోళనలో సమీప గ్రామాల జనం
- ఉద్యోగుల్లో భయం భయం



అమరరాజా ఫ్యాక్టరీలో ఎగసిపడుతున్న మంటలు

చిత్తూరు కలెక్టరేట్/చిత్తూరు రూరల్/యాదమరి : పల్లెవాసులు నిద్రకుపక్రమించే సమయం.. ప్రశాంత వాతావరణం.. ఇంతలో ఒక్కసారిగా భారీ శబ్దం.. కిలోమీటర్ మేర విస్తరించిన దట్టమైన పొగ.. పెద్ద ఎత్తున ఎగసిన మంటలు.. సమీపంలోని అమరరాజా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించిదనే వార్త దావానలంలా వ్యాపించింది. పెద్దసంఖ్యలో గ్రామీణులు పరిశ్రమ వద్దకు పరుగులు తీశారు. అందులో పని చేస్తున్న తమవారు ఎలా ఉన్నారో అని భయాందోళనకు గురయ్యారు. కంపెనీలు బ్యాటరీలు ఒక్కోటి పేలుతుంటే స్థానికులు, అమరరాజా ఉద్యోగులు హడలిపోయారు. ఎక్కడ చూసినా మంటలు.. ఉక్కిరిబిక్కిరి చేసే పొగ.. అయినప్పటికీ ఫ్యాక్టరీ యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో ఆగ్రహంతో రగలిపోయారు. కనీసం సహాయక చర్యలు సైతం చేపట్టలేని సిబ్బంది మండిపడ్డారు. ఘటనా స్థలంలో జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి పెద్దిరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసమూర్తి, సీఐ శ్రీనివాసరెడ్డి పరిస్థితులను సమీక్షించారు.

నిబంధనలకు నీళ్లు!

యాదమరి మండలం మోర్దానపల్లి అమర్ రాజా ఫ్యాక్టరీలో సోమవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఫైర్ సిబ్బంది, కంపెనీ యాజమాన్యం నిబంధనలు పాటించనట్లు గుర్తించారు. అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం ఆస్పత్రి భవనాలను నిర్మించాలి. అగ్నిప్రమాదం సంభవిస్తే.. మంటలు ఆర్పేందుకు అవసరమైన పరికరాలు ఫైర్ హైడ్రెంట్స్, ఎయిర్ రిలీజ్ వాల్వ్‌లు, ఫైర్ అలారం, ఫైర్ హోసిల్ బాక్స్‌తోపాటు భవనం విస్తీర్ణం, ఎత్తును బట్టి నిర్ణీత సామర్థ్యం మేర నీటి ట్యాంకలు ఉండాలి. కానీ, క్షేత్రస్థాయిలో ఇవేవీ కనిపించలేదు

గతంలోనూ ఇలాగే..

పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామంలో అమరరాజా గ్రూపునకు చెందిన మంగళ్ ఇండస్ట్రీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. అప్పట్లో రూ.20 కోట్ల మేర నష్టం వాటిల్లింది. అదృష్టవశాత్తూ ఆ ఫ్యాక్టరీ యూనిట్‌లోని దాదాపు 300 మంది కార్మికులు సురక్షితంగా బయటపడ్డారు. అయినప్పటికీ అమరరాజా యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సమస్యల పరిష్కారానికే 'స్పందన'



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హరి నారాయణన్

చిత్తూరు కలెక్టరేట్ : స్పందన వినతులను ఎప్పటికప్పుడు పరిశీలించి చిత్తశుద్ధితో పరిష్కరించాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. తూతూమంత్రంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందన అర్జీలు రీఓపెన్ కాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో సుస్థిర అభివృద్ధి,లక్ష్యాల సాధనకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గర్భిణులు, బాలింతల్లో అనీమియా నివారణకు కృషి చేయాలని సూచించారు. రాజంపేట, చిత్తూరు ఎంపీల నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఈలు చంద్రశేఖర్ రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, డీఈఓ విజయేంద్రరావు, సీపీఓ ఉమాదేవి, డీఐఓ రవి రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగజ్యోతి, ఐసీడీఎస్ పీడీ నాగశైలజ, బీసీ, సోషల్ , ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు రబ్బానీబాషా, రాజ్యలక్ష్మి, మూర్తి పాల్గొన్నారు..

243 అర్జీలు..

స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి 243 అర్జీలు అందినట్లు డీఆర్ఓ రాజశేఖర్ తెలిపారు. అందులో రెవెన్యూ సమస్యలపై 147, డీఆర్‌డీఏ- 80, హౌసింగ్ -8, వైద్యఆరోగ్య శాఖ-1, ఎక్సైజ్-1, నగర పాలక సంస్థ -1, ఇరిగేషన్- 1, భూగర్భ గనులు-1, జెడ్పీ-1, డ్వామా-1,ఉపాధి కల్పన సమస్యలపై ఒక వినతి వచ్చినట్లు వివరించారు.

బహిరంగ చర్చకు సవాల్!



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- లోకేష్‌పై వైఎస్సార్‌సీపీ నేతల ఆగ్రహం

శాంతిపురం : యువగళం పాదయాత్రలో నారా లోకేష్ అసత్య ఆరోపణలపై వైఎస్సార్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. సోమవారం వారు మాట్లాడుతూ 35 ఏళ్లు ఎమ్మెల్యేగా చంద్రబాబు కుప్పం నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలన్నారు. 25 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రకటించిన లోకేష్, ఆ విషయం రుజువు చేయాలని డిమాండ్ చేశారు. కుప్పం వెనుకబాటుకు చంద్రబాబే కారణమన్నారు. బినామీలతో విద్యా సంస్థలు పెట్టించడం తప్ప, ప్రభుత్వ మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీలను తీసుకురాలేక పోయారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏడాదికి ఒకసారి కూడా కుప్పం రాని చంద్రబాబు, ఇప్పుడు కపట ప్రేమ చూపుతున్నారని మండిపడ్డారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో డిగ్రీ కళాశాల మంజూరు చేస్తే, చంద్రబాబు ఇచ్చాడని చెప్పడం లోకేష్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. కుప్పంను రెవెన్యూ డివిజన్ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్ కుప్పం వచ్చిన ప్రతి సారీ జనాన్ని రెచ్చగొట్టేందుకే ప్రయత్నిస్తున్నారన్నారు. కార్యక్రమంలోఅటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణమూర్తి, నాయకులు పట్టాభి, శ్రీరాములు, వరదరాజులు, చంగమరాజు, దేవేంద్రప్ప, మురుగేష్, కృష్ణ, గజ్జల మోహన్ పాల్గొన్నారు.

ఆదిత్య ఎల్-1కు పేలోడ్ అందజేత

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధనసంస్థ (ఇస్రో) సూర్యుడిపై పరిశోధనకు ఈ ఏడాది పీఎస్ఎల్‌వీ రాకెట్ ద్వారా ప్రయోగించనున్న ఆదిత్య-ఎల్1 ఉపగ్రహంలోని విజిబుల్ లైన్ ఎమిషన్ కరోనాగ్రాఫ్ (వీఈఎల్‌సీ) అనే పేలోడ్‌ను బెంగళూరులోని యూఆర్‌రావు స్పేస్ సెంటర్ డైరెక్టర్ ఎం.శంకరన్ అందజేశారు. ఈనెల 26న రిపబ్లిక్‌డే సందర్భంగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ వారిచే ఇస్రో చైర్మన్ సోమనాథ్ సమక్షంలో దీన్ని అందజేశారు. సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు రూపొందించిన ఈ పేలోడ్‌ను రిపబ్లిక్‌డే వేడుకల్లో అందజేసినట్టు ఇస్రో తన వెబ్‌సైట్‌లో సోమవారం నాడు పేర్కొంది. 1,475 కేజీలు బరువు కలిగిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహంలో ఆరు పేలోడ్స్ అమర్చి పంపుతున్నారు. వీటి బరువు 244 కిలోల వరకు ఉంటాయి. సూర్యుని వలయంలో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసేందుకు యాస్‌పెక్స్, సూట్, వెల్సి, హెలియోస్, పాపా, సోలెక్స్ అనే అరు ఉపకరణాలు (పేలోడ్స్) రూపొందించి ఉపగ్రహాన్ని తయారుచేస్తున్నారు. ఇందులో విజబుల్ లైన్ ఎమిషన్ కరోనాగ్రాఫ్ (వీఈఎల్‌సీ) అనే పరికరాన్ని మాత్రమే సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు రూపొందించారు. దీని బరువు 90 కేజీల దాకా ఉంటుంది. ఇది 1.7, 1.1, 0.7 మీటర్ల పరిమాణంలో ఉంటుంది. సోలార్ డిస్క్ నుంచి వేరు చేయడానికి, డిస్క్ నుంచి కాంతిని విస్మరించడానికి ఒక యంత్రాన్ని కలిగి ఉంటుంది. కరోనా నుంచి కాంతి తదుపరి ప్రాసెసింగ్ కోసం కరోనాగ్రాఫ్ ద్వారా సంగ్రహించనుంది. సూర్యుని ఉపరితలం కేవలం ఆరువేల డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉన్నపుడు కరోనా ఉష్ణోగ్రత మిలియన్ డిగ్రీలకు ఎలా చేరుకోగలదో పరిష్కరించేందుకు అవసరమైన డేటాను సేకరిస్తుంది. అయితే సూర్యుడి అంతర్భాగ ఉష్ణోగ్రత ఆరు వేల కెల్విన్ డిగ్రీలు దాటి పోతుండడం, కరోనాలో వేడి పెరిగిపోతుండడానికి కారణం అంతు చిక్కడం లేదు. ఈ అంశంపై ఆదిత్య-ఎల్1 దృష్టి సారించి పరిశోధనలు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. అంతా సవ్యంగా జరిగితే ఈ ఏడాది జూన్, జులైకంతా ఆదిత్య-ఎల్1 ప్రయోగాన్ని పూర్తి చేయడానికి ప్రొఫెసర్ యూఆర్‌రావు స్పేస్ సెంటర్ వారు ఉపగ్రహాన్ని రూపొందిస్తున్నారు.



ఆదిత్య ఎల్-1లో అమర్చబోయే పేలోడ్ నమూనాను అందజేస్తున్న దృశ్యం

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR

■Course: 10th, +2, UG, PG, Diploma, B.Tech, M.Tech, URE Trust. 9246998673 nnrao9719@gmail.com only discountiued student's

■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

ONE / TWO SITTING

■ Degree (All), B.Tech(All), Diploma (All), Ph.D (All), B.Ed, Nursing Courses, AP & TN-University. Distance/Regular-2022-23 Passout (AP College, 9393622612).

Real Estate

PLOTS FOR SALE

■DTCP Approved 2012 Layout on Main Road, Few Prime Plots 30/60 Ankanams Outright Sale Immediately Backside IISER & Near IIT, Yerpedu, 9741077440.

■ తిరుపతి కలెక్టర్ ఆఫీస్ కి దగ్గరగా మార్గ్ అపార్ట్‌మెంట్స్ ప్రక్కన తుడ అప్రూవల్ విజయ సాయి లేఅవుట్ నందు 50 అం.లు నార్త్ ఫేస్ ప్లాట్ అమ్మబడును. ✆ 07013194069.

■ తిరుపతి, రేణిగుంట రోడ్డులోని గొల్లవాని గుంట నందు 40 అంకణాలు కల్గిన East Face Plot అమ్మబడును. సంప్రదించండి సెల్: 9393627572.

Services

■శ్రీ మారుతి కొరియర్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంబంధించిన కొరియర్ బ్రాంచ్ ఆఫీసులు తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో కలవు. ✆ 9000088104, 7981673358.

బంగారం కొనబడును

■బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5100. సంప్ర: 9700312403, 9398394289.

■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888

Wanted

■ శ్రీరామ్ ఫైనాన్స్ లి. బ్రాంచిలు నందు & మండలాలవారిగా పనిచేయుటకుField Executives కావలెను. డిగ్రీ కల్గి 28సం.లు యువకులు కావలెను. జీతం:15,000 +ఇన్సెం టివ్, టూ వీలర్ మస్ట్. సంప్ర:kavitha.pasupulet@shriramfinance.me ✆ 9121152397.

■ తిరుపతిలో VJR Builders నందు పనిచేయుటకు Receptionist & Accountant (Exp.5 Years) కావలెను. సంప్ర: 7989554997, 8978919386.

■ తిరుపతి, శ్రీ అన్నమయ్య ఎంటర్‌ప్రైజెస్ (ట్రైల్స్ షాప్)కు అనుభవం కల్గిన పు/ స్త్రీలు ఉ.8-రా.8వరకు & టాటా ఏసీ డ్రైవింగ్ లైసెన్స్ కల్గిన డ్రైవర్ కావలెను.ఆకర్షణీయమైనజీతం. 9703144469.

■ తిరుపతి రెడ్డి రెడ్డి కాలనీలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు OT స్టాఫ్, నర్సింగ్ సిస్టర్స్, ఫార్మసిస్ట్ స్టాఫ్, రిసెప్షనిస్ట్ స్టాఫ్ కావలెను. 90007 99985, 91770 00231.

■ డాక్టర్స్ ఫార్మసి మెడికల్ షాపు నందు శ్రీకాళహస్తి,గూడూరు,సూళ్లూరుపేట, నాయుడుపేట నందు పని చేయుటకు అనుభవం గల వారు కావలెను. ఆకర్షణీయమైన జీతం.Exp: 1 Year సంప్రదించండి: 78720 38839, 8888 772277.

■ గూడూరు నరశింగరావుపేటలోని శ్రీగురుసాయి మందిర్‌నకు ఇద్దరూ పూజారులు కావలెను. ఆసక్తి కరమైన జీతం & ఇంటి బాడుగ ఇవ్వబడును. సంప్రదించండి: 98480 96822, 93326 44167.

■ VIP's ఇంట్లో పేషెంట్ ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp. Dr., Q: 5th - డిగ్రీ, 10-30 వేల జీతం. భో+రూం ఫ్రీ. Hyd ఫోన్ 7995365999.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573833520, 9059633520

■ Job Vacanices 1) Accounts Manager (3-5 Yrs Exp in Tally) Salary : 20k).2) Data Operator (Exp.1yr- Salary & Incentives-15k). 3) Sales Executive (Salary -10k + Incentives) - Chittoor. 4) Sales Executive (Salary -10k + Incentives) - Srikalahasti. Vijaya Bharati Automobiles Pvt Ltd TATA Passenger car dealer Tirupati. Cont : 98661 96669

■ సెక్యూరిటీఫీల్డ్‌లో మార్కెటింగ్ & ఆపరేషన్స్‌లో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. 30 వేలు జీతం+20వేలు ఇన్సెంటివ్స్&TA,DA. Mega Force Security,Nellore. సంప్ర:76800 77930.

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర:: 7815811791

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం:: పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్ వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391038981, 9246585901.

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ వ్యవసాయరంగ ఉత్పత్తులను అమ్ముటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ. Freshers Also Apply. సంప్రదించండి : 91000 98441, 0861-3563368.

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509588

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/-
అదనపు లైనుకు రూ. : 90/-
CONTACT : 9440166091, 9951602970

నేటి నుంచి ఎస్పీఎల్ పోటీలు

- ఉదయం 9గంటలకు ప్రారంభం



తిరుపతి ఎడ్యుకేషన్ : తుమ్మలగుంటలోని డాక్టర్ వైఎస్సార్ క్రికెట్ మైదానంలో మంగళవారం నుంచి సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు సాక్షి బ్రాంచ్ మేనేజర్ సత్యేంద్రబాబు తెలిపారు. జూనియర్స్, సీనియర్స్ విభాగంలో ఎస్పీఎల్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా వివిధ కళాశాలల జట్లు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. సీనియర్స్ విభాగంలో 31, జూనియర్స్ విభాగంలో 7, మొత్తం 38 జట్లు తలపడనున్నట్లు తెలి పారు. క్రీడాకారులు తప్పనిసరిగా తెల్లని దుస్తులు, షూ, సేఫ్టీ కిట్స్‌తో హాజరవ్వాలని సూచించారు. క్రికెట్ బాల్స్‌ను తామే అందిస్తామన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని, నిర్ణీత సమయానికి అరగంట ముందే మైదానంలో ఉండాలని, కళాశాల ఐడీ కార్డు, వయో నిర్ధారిత సరిఫికెట్లు తీసుకురావాలని పేర్కొన్నారు. ఐసీసీ నియమ నిబంధనలను అనుసరించి ఈ పోటీలు జరుగుతాయని, అంపైర్‌దే తుది నిర్ణయమని తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రీజనల్ స్థాయికి అర్హత సాధిస్తారన్నారు.

నేడు క్రికెట్ మ్యాచ్‌ల వివరాలు

తొలిరోజు సీనియర్ విభాగంలో క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ పోటీల్లో మొత్తం 12 జట్లు తలపడనున్నాయి.

సమయం	జట్లు	గ్రౌండ్
ఉ: 9	ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల వర్సెస్ ఎస్వీ యూనివర్సిటీ	1
ఉ: 11	ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల (రామచంద్రాపురం) - సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల	1
మ: 2	శ్రీపద్మావతి స్కూల్ ఆఫ్ ఫార్మసీ వర్సెస్ రమణ డిగ్రీ కళాశాల	1
ఉ: 9	ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల (తిరుపతి) వర్సెస్ ఎస్వీఈసీ తిరుపతి	2
ఉ: 11	ఎస్‌డీహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల వర్సెస్ ఎస్వీసీఈ కళాశాల	2
మ: 2	వీబీఆర్ డిగ్రీ కళాశాల వర్సెస్ ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల	2

ముగిసిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు

- సత్తా చాటిన చిత్తూరు జిల్లా జట్లు

నంద్యాల(అర్బన్): అండర్-14 బాల బాలికల రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీల్లో కర్నూలు జిల్లాకు డబుల్ క్రౌన్ దక్కింది. ఈ పోటీల్లో జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నంద్యాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన త్రోబాల్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ పోటీల్లో బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో కర్నూలు, ద్వితీయ స్థానంలో చిత్తూరు, తృతీయ స్థానంలో వైజాగ్ జట్లు విజేతలుగా నిలిచాయి. బాలికల విభాగంలో ప్రథమ స్థానం కర్నూలు, ద్వితీయ స్థానం అనంతపురం, తృతీయ స్థానం చిత్తూరు జట్లు విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సాయిగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా గురురాజ విద్యాసంస్థల అధినేత దస్తగిరిరెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, గురురాజ విద్యాసంస్థల డైరెక్టర్ మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి, కర్నూలు జిల్లా శాప్ కో ఆర్డినేటర్ శ్రీనాథ్, క్రీడా సమాఖ్య నంద్యాల జిల్లా కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర సీఎం కప్ కోఆర్డినేటర్ ఏపీరెడ్డి హాజరయ్యారు. అనంతరం విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఉత్తమ క్రీడాకారుల అవార్డులు బాలుర విభాగంలో శ్రీహరి, బాలికల విభాగంలో మనోజ్ఞనను వరించాయి. ఆయా జట్లలో ప్రతిభ చాటిన క్రీడాకారులను జాతీయస్థాయి పోటీలకు ఎంపికచేశారు.

జాతీయ స్థాయి జట్లు

బాలుర జట్టు: మహేష్, శరత్‌కుమార్‌రెడ్డి, రాజ్ కుమార్, చైతన్య, వంశీకృష్ణ, జన్నత్, మత్యరాజు, రిచార్డ్ డేనియల్, శివసాయిరెడ్డి, సాయినాథ్, ప్రసాదరెడ్డి, శ్రీహరి

బాలికల జట్టు: మనోజ్ఞా, పూజిత, సుజాత, దివ్య, అంకిత, బృంద, హర్షిణిరెడ్డి, మహిత, నర్సమ్మ, లాస్యప్రియ, ఇందూ, కీర్తన

ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ తప్పనిసరి



మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా జగనన్న ఇళ్ల నిర్మాణాలను ప్రతిరోజూ తప్పనిసరిగా పర్యవేక్షించాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది నాటికి గృహ నిర్మాణాలను పూర్తి చేయించాలన్నారు. పనుల పురోగతిలో వెనుకబడిన నియోజకవర్గాల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు, నగరి, పూతల పట్టు, గంగాధరనెల్లూరు నియోజకవర్గాల్లో గృహనిర్మాణాల పనులను వేగవంతం చేయాలన స్పష్టం చేశారు. కాన్ఫరెన్స్‌లో జేసీ వెంకటేశ్వర్, హౌసింగ్ పీడీ పద్మనాభం పాల్గొన్నారు.

బైక్ దొంగల అరెస్ట్

- 21 ద్విచక్రవాహనాల స్వాధీనం
- ముగ్గురు నిందితుల్లో ఇద్దరు మైనర్లు



స్వాధీనం చేసుకునన బైక్‌లు, నిందితుడిని చూపుతున్న పోలీసులు

సోమల: మండలంలోని మల్లేశ్వరపురం శివాలయం వద్ద సోమవారం పోలీసులు ముగ్గురు బైక్ దొంగలను అరెస్ట్ చేశారు. సీఐ మధుసూదన్ కథనం మేరకు.. వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా బైక్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు ఆపకుండా వెళ్లిపోయారు. దీంతో ఎస్ఐ మారుతి వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. విచారించగా పలు వివరాలు వెల్లడయ్యాయి. నిందితులు కొద్దికాలంలో పలు ద్విచక్రవాహనాలను చోరీ చేసినట్లు తెలిసింది. అపహరించిన బైక్‌లను చింపిరెడ్డిగారిపల్లె సమీపంలోని చెరుకు తోటలో దాచి పెట్టినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మొత్తం 21 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో రాగింటి సంతోష్(19)చౌడేపల్లె మండలం దుర్గసముద్రానికి చెందినవాడని మిగిలిన ఇద్దరు మైనర్లని పోలీసులు తెలిపారు. దాడిలో ఏఎస్ఐ షామీర్ బాషా, సిబ్బంది సమీవుల్లా,కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

రైలు కిందపడి విద్యార్థి ఆత్మహత్య

చంద్రగిరి: రైలు కిందపడి విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని నరసింగాపురం-కొటాల మార్గంలోని రైల్వే పట్టాలపై చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం.. అనంతపురం జిల్లా, నార్పాల మండలం, దుగుడు గ్రామానికి చెందిన జగదీశ్వర్ రెడ్డి(21) పులిచర్ల మండలం, దిగువపాలకలవారిపల్లి సమీపంలోని ఎంజేఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీలో ఈసీఈ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం సాయంత్రం జగదీశ్వర్‌రెడ్డి నరసింగాపురం-కొటాల మార్గంలో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కేసు దర్యాప్తులో ఉంది.

డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులకు 7న ఇంటర్వ్యూలు

తిరుపతి తుడా : టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి హృదయాలయం (చిన్నపిల్లల గుండె చికిత్సల) ఆస్పత్రిలో కాంట్రాక్టు ప్రాతిపదికన పేనిచేయడానికి డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులకు ఫిబ్రవరి 7న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు టీటీడీ తెలిపింది. ఇందులో ఓసీ-1, ఎస్సీ-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సేవలందించేందుకు ఎంబీబీఎస్ విద్యార్హత గల అభ్యర్థులకు తిరుపతి బర్డ్ ఆస్పత్రి ప్రాంగణంలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అదే రోజు ఉదయం 10 గంటలకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ ఉంటుందని వెల్లడించింది. అభ్యర్థులు తమ విద్యార్హతలు, అనుభవానికి సంబంధించిన ధ్రువ పత్రాల ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించింది. ఇతర వివరాలకు www.tirumala.org వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరింది.

శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము
దిగువపల్లి గ్రామము, చౌడేపల్లి మండలము, చిత్తూరు జిల్లా
సీల్డు టెండరు ప్రకటన
దేవస్థానమునకు సంబంధించి 01.04.2023 నుండి 31.03.2024 వరకు అనగా ఒక సంవత్సర కాలపరిమితి 1) ఆనిటరి సామాగ్రి సరఫరా చేయుట 2) పూల మాలలు సరఫరా చేయుట 3) కుంకుమ మరియు రవిక పీసులు సరఫరా చేయుట 4) టిక్కెట్టు పేపరు రోల్సు సరఫరా చేయుట 5) గోశాలకు అవసరమగు పీడ, దాణా సరఫరా చేయుట 6) తీర్థము బాటిల్ (1లీ) సరఫరా చేయుట 7) దేవస్థానము అవసరములకు పోను మిగిలిన బియ్యము, బెల్లము, ఎండు కొబ్బరి, కందిపప్పు, ఖాళీ నెయ్యి-నూనె డబ్బాలు తీసుకొనుట 8) తీర్థము బాటిల్ నింపి భక్తులకు ఇచ్చుట 9) టాయిలెట్ గదుల నిర్వహణ 10) గోశాలలోని గోవుల నిర్వహణ అను టెండర్ హక్కులకు సీల్డ్ టెండర్ ద్వారా ఆసక్తి కల్గిన వారు 01.02.2023 నుండి 11.02.2023 లోపల దాఖలు చేసుకొనవచ్చును. సీల్డ్ టెండర్లు 14.02.2023 తేదిన తెరవబడును. ఇతర వివరములకు ఫోన్ నెం.9491000741, 9550390908, 9966557293 ద్వారా సంప్రదించవచ్చును.
మిద్దింటి శంకర్ నారాయణ, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి
సం/- బి.చంద్రమౌళి, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి